

# నవభూమి తెలంగాణ అనుబంధం

03 అక్టోబర్,2024 గురువారం పేజీలు:10

www.epaper.navabhoomi.in


### బీఆర్ఎస్ కార్యాలయంలో మహాత్మా గాంధీకి

# ఘన నివాళులు

- చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన
- మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి నవభూమి** సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చిన మహనీయుడు మహాత్మా గాంధీ అని పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డిఅన్నారు. బుధవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా పార్టీ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి ని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్యాగ్రహమే ఆయుధముగా అహింస మార్గంలో పోరాడి భారతదేశానికి స్వేచ్ఛ స్వాతంత్రం తీసుకొచ్చారని గుర్తు చేశారు .విద్య, ఆర్థిక, కుల సమానత్వం తోనే గ్రామస్వరాజ్యం సాధ్యమని అన్నారు. గాంధీజీ దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన మహావ్యక్తి అని గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. గాంధీజీ కలలు కన్న నవసమాజ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, పట్టణ పార్టీ కార్యదర్శి కృష్ణగౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, శ్రీనివాస్, మెదక్ మండల పార్టీ అధ్యక్షులు అంజ గౌడ్, నాయకులు లింగ రెడ్డి, శంకర్, మోహన్ రాథోడ్, ఇస్మాయిల్,కిరణ్, రంజిత్ నాయక్, లడ్డు నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# మహాత్ముని బాటలోనే యువత నడవాలి

- రాందాస్ చౌరస్తాలో ,ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహాత్మునికి నివాళులు
- మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి నవభూమి** మహాత్మా గాంధీ బాటలో నేటి యువతరం నడవాలని, శాంతియుతమైన మార్గాన్ని ఎంచుకున్నప్పుడే యువత అభివృద్ధి చెందుతారని మెదక్ నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతిని పురస్కరించుకోని మెదక్ పట్టణంలోని రాందాస్ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. అలాగే ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధ్యమంలో గాంధీ పాత్ర మరువ రానిదని ఆయన గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ చంద్రపాల్, మెదక్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూడూరి ఆంజనేయులు, కౌన్సిలర్ లు దొంతి లక్ష్మి ముత్యం గౌడ్, దాయర లింగం, ప్రవీణ్ గౌడ్, బొద్దుల రుక్మిణి క్రిష్ణ, రాగి అశోక్, ఆవారి శేఖర్, గోదల సాయిరాం లతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు బొజ్జ పవన్, మహేశ్ గౌడ్, గాడి రమేశ్, మంగ రమేశ్ గౌడ్, శంకర్, శ్రీనివాస్ చౌదరి, పద్మారావు, గూడూరి క్రిష్ణ, అరవింద్, శ్రీనివాస్, శివ రామక్రిష్ణ, నాగరాజు, పోచందర్, హాఫిజోద్దీన్, దాయర రవి, సిద్దిరాములు, సామ్సన్ బాని, బాల్ రాజ్,వెంకటనారాయణ, భరత్ గౌడ్, కొండ శ్రీను, రమణ, దేవుల రమేశ్, నాగిరెడ్డి, ప్రభాకర్, బెస్త పవన్, రాజలింగం, మైసన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా మహాత్మగాంధీ జయంతి పూలమాలలు

# వేసిన టీఎస్ యుటిఎఫ్

- జిల్లా అధ్యక్షుడు ఎస్ రవి ప్రసాద్ గౌడ్. జిల్లా ప్రధాన కార్యదర్శి డి. కృష్ణయ్య.



**వీపనగండ్ల అక్టోబర్ 3 నవభూమి :** జాతిపిత మహాత్మాగాంధీ 155వ జన్మదిన పురస్కరించుకొని టీఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగానే నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఎస్.రవి ప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి .కృష్ణయ్య మాట్లాడుతూ,,, జాతీయ సమైక్యత కోసం శాంతి సామరస్యం, సమగ్రత కోసం కృషి చేసిన మహాత్మా గాంధీని ఆదర్శంగా తీసుకొని ముందుకెళ్లాలని కోరారు. మత సామరస్యం నెలకొల్పి,కులమతాల వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటాలు ,ఆదర్శాలను జాతి ముందుకు తీసుకెళ్లాలని కోరారు. అలాగే జాతిపిత మహాత్మా గాంధీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ ముందుకు సాగాలని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ నాయకులు ఆర్ రామన్ గౌడ్ ,బి వెంకటేష్, పి.శ్రీనివాస్ గౌడ్ ఎన్ ,చంద్రయ్య ,తిమ్మప్ప అయోధ్యరాములు, శ్రీరామ్ ,మల్లేష్, వాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై ఉద్యమించాలి

### సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ

- రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరచింది హామీలు ఇచ్చేవరకు ప్రజలకు అండగా ఉండి ఉద్యమించాలి, సిపిఎం రాష్ట్ర జిల్లా నాయకులు



**వీపనగండ్ల అక్టోబర్ 3 నవభూమి :** సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ సిపిఎం బొల్లారం గ్రామ జనరల్ బాడీ సమావేశం ఎం కృష్ణయ్య ఇంటిదగ్గర కృష్ణయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ మాట్లాడుతూ,,, రానున్న రోజుల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేసి, ప్రజా పోరాటాలు నిర్వహించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక, ఉన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుంది, ఇచ్చిన హామీలు నెరవేర్చేంతవరకు ఉద్యమించాలని వారు పిలుపునిచ్చాను. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్, మండల కార్యదర్శి డి బాల్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు ఏం నాగిరెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎం కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు వి కృష్ణయ్య,నాగరాజ్, గ్రామ కార్యదర్శి బాల గౌడ్, నాయకులు ఎం వెంకటస్వామి, తిరుపతయ్య,చిట్టెమ్మ, ఓమేశ్వరమ్మ, రంగస్వామి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. గ్రామ కార్యదర్శిగా బాల గౌడ్, కమిటీ సభ్యులుగా ఎం. కృష్ణయ్య, వీ. కృష్ణయ్య, ఎం. వెంకట్ స్వామి, నాగరాజు, తిరుపతయ్య, వెంకటమ్మ, ఓమేశ్వరమ్మ. కమిటీకి ఆహ్వానితులుగా పార్టీ సీనియర్ నాయకులు నాగిరెడ్డి ఎన్నిక చేసుకోవడం జరిగింది. గ్రామ కమిటీలో మాపై బాధిత తో ఎన్నుకున్నందుకు సిపిఎం పార్టీ నాయకులు సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకుకి కృతజ్ఞతలు తెలిపారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలలు



**చొప్పదండి,అక్టోబర్1(నవ భూమి) :** గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నీరజ, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, నాయకులు సాంబయ్య, గంగయ్య, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.

## క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి



**చొప్పదండి,అక్టోబర్1(నవ భూమి) :**మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, ఆశయ సాధనకై నిరంతరం కృషిచేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిపి వల్లాల కృష్ణహరి, మార్కెట్ పాలకవర్గ సభ్యులు ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, చుప్ప శ్రీనివాస్, చిలుక సంజీవ్, జక్కుల అనిల్ కుమార్, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్ నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, చీకటి కుమారస్వామి, పెద్ది రాజేందర్, దూస కైలాసపతి, గడమల్ల గంగారాం, నూనె చందు, మారం శ్రీనివాస్ యాదవ్, పెద్ది శ్రీనివాస్, దొంగరి రమేష్, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, ఇరుకుల్ల సంతోష్, తోట కరుణాకర్ పాల్గొన్నారు.

## రుక్మాపూర్‌లో గాంధీ జయంతి



**చొప్పదండి ,అక్టోబర్ 2 (నవభూమి) :** రుక్మాపూర్ గ్రామపంచాయితీ కార్యాలయంలో గ్రామ కార్యదర్శి విజయ ఆద్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా "గ్రామ సభ " నిర్వహించారు. తాజా మాజీ ఎం పి పి చిలుక రవీందర్ మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తాజా మాజీ సర్పంచ్ చిలుక లింగయ్య,మాజీ సర్పంచ్ కర్రె శ్రీనివాస్, మాజీ ఎం పి టి సి ముద్దసాని రంగయ్య, శ్రీ వేంకటేశ్వర సేవా సమితి అధ్యక్షులు గాండ్ల సతీష్, తాజామాజీ వార్డు సభ్యులు ముద్దసాని సంపత్,తాటికొండ లక్ష్మీ రవీందర్, డీలర్లు వనిత, రాము, ఫీల్డ్ అసిస్టెంట్ అంజలీదేవి, వీ వో కవిత,కారోబార్ సలీం పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ చిత్ర పటానికి పాలకుర్తి

### తహాశీల్దార్ ఘన నివాళి

### పాలకుర్తి తాహాశీల్దార్ శ్రీనివాస్



**జనగామ(నవభూమి ప్రతినిధి) అక్టోబర్(2) :** భారత స్వాతంత్ర్య ఉద్యమం ముఖ్య నాయకులలో ఒకరైన అహింస తత్వశాస్త్రం వ్యూహానికి మార్గదర్శకులైనమహాత్మాగాంధీ జన్మదినాన్నిపురస్కరించుకుని బుధవారం ఆమహానుబావుని చిత్రపటానికి పూలమాల లు వేసి ఘనగా నివాళు లుఅర్పించారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి తాహశీల్దర్ శ్రీనివా స్,సిబ్బంది పాల్గొన్నారు.

# వేంకు ఆప్తుడు దూరమైండు

◆ కంటతడి పెట్టిండు కడసారిగా పాడే మోసిండు
◆ సూర్యకిరణాలు రాకముందే ఉదయ్ అస్తమించింది



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవ భూమి :**చుక్కల ఉదయ్ చందర్ పార్టీలకతీతంగా అందరివాడిగా అందరిలో ఒకడుగా గుర్తింపు పొందిన చుక్కల ఉదయ్ చందర్ ను దాదాపుగా అందరూ ఉదయ్ గానే పిలుచుకుంటారు. మంగళవారం తెల్లవారుజామున గుండెపోటుతో మృతి చెందాడు. ఆ వార్త విన్న వెంటనే పార్టీలకతీతంగా వేలాది మంది వచ్చి నివాళులర్పించారు. ఉదయ్ చందర్ తన ఆస్తిని కరిగించి ఆపదలో ఉన్నవారు తన వద్దకు వస్తే ఎంతోకొంత ఆదుకునే గుణం ఉన్న వ్యక్తి. రాజకీయాలలో కొంతమందికి శత్రువులు ఉండటం అనివార్యం కానీ ఉదయ్ కి శత్రువు లేరని చెప్పుకోవాలి. పార్టీలతోపాటు వాటితో సంబంధం లేని వారితో కూడా స్నేహ పూర్వక సంబంధాలను కొనసాగించేవాడు. ఇలాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారు. ఇతరులకు సహాయపడటం వల్ల ఆర్థికంగా కూడా బాగా నష్టపోయాడు. అయినా తన విధానాన్ని మార్చుకోలేదు. అందుకు కారణం కూడా లేకపోలేదు. విద్యార్థి దశలోనే వరంగల్ పాలిటెక్నిక్ లో చదువుతున్న సందర్భంగా విప్లవ రాజకీయాల వైపు ఆకర్షితుడై రాడికల్ విద్యార్థి నాయకుడిగా ఎదిగిన ఉదయ్ అనేక నిర్బంధాలను చవిచూశాడు. పదిమంది కోసం బ్రతకాలని సమాజంలో మార్పు రావాలని బలంగా నమ్మిన ఉదయ్ అటు తరువాత జర్నలిజం వృత్తిలోకి వచ్చాడు ఆ వృత్తిలో కూడా నూటికి 80% గా పీడనకు గురవుతున్న ప్రజల పక్షాన తనకలాన్ని ఉపయోగించారు. ఆ సమయంలో కూడా సాటి వ్యక్తులకు సహాయపడే విధానాన్ని కొనసాగించాడు. మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో అందరివాడిగా గుర్తింపు తెచ్చుకోగలిగాడు. ఈ క్రమంలోనే ఎన్టీఆర్ పెట్టిన తెలుగుదేశం పార్టీలో చేరాడు. నిత్యం ప్రజల మధ్య ఉండటంవల్ల ఆ పార్టీ కూడా గుర్తించి పట్టణ అధ్యక్ష బాధ్యతలు అప్పగించి. జిల్లాల అధ్యక్ష స్థాయికి ఎదిగాడ్ను . పార్టీలకతీతంగా అందరితో కలిసిమెలిసి ఉండటం సమస్యల పరిష్కారంలో కూడా నా, ని అనే తేడా లేకుండా న్యాయం పక్షమే ఉండేవాడు. దీంతో అన్ని వర్గాల ప్రజల్లో ఆప్తుడుగా గుర్తింపు పొందాడు. వేం నరేందర్ రెడ్డి ఎమ్మెల్యే కావడం కోసం చుక్కల ఉదయ్ చందర్ కృషి కూడా మరువలేనిది. ప్రభుత్వ ముఖ్య సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి చుక్కల ఉదయ్ చందర్ మంచి అప్పుడు. వేం మైబాద్ వస్తే ఉదయ్ దగ్గరికి రావాల్సిందే అంటే వారి బంధం ఎంత బలంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. వేం నరేందర్ రెడ్డి టిడిపిని వదిలి కాంగ్రెస్ లోకి పోయిన సమయంలో ఉదయ్ చందర్ కూడా వేం దారిలోనే అడుగులు వేశాడు. దీంతో గత 30 ఏళ్లుగా వారి మధ్య ఉన్న స్నేహబంధం చెక్కుచెదరకుండా కొనసాగింది అందు కారణం ఇద్దరు ఒకే రాజకీయ అభిప్రాయాలతో ఉండటం సమస్య వచ్చినప్పుడు దీటుగా కలిసి ఎదుర్కోవడం సమయస్ఫూర్తిగా ముందుకు సాగటం సమాజం పైన రాజకీయాల పైన పూర్తి అవగాహన ఉండటం వల్ల వీరిద్దరి మధ్య అనుబంధం బాగా పెరిగింది. ఉదయ్ మృతి చెందాడని వార్త విన్నవేం నరేందర్ రెడ్డి భావోద్వేగానికి గురయ్యాడు కంటతడి పెట్టాడు బోరున ఏడ్చాడు. తనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నాడు. ఇలా జరుగుద్దని అనుకోలేదు.భవిష్యత్తు ఉన్న నాయకుడి హఠాన్మరణం జీర్ణించుకోలేకపోయాడు.



టిడిపిలో కొనసాగుతున్న సమయంలోనే న్యాయవాద వృత్తిని కూడా కొనసాగించాడు. క్రిమినల్ లాయర్ గా మంచి గుర్తింపు పొందాడు. బార్ అసోసియేషన్కు అధ్యక్షుడిగా కూడా కొనసాగాడు అయితే పూర్తి కాలం రాజకీయాలలో ఉండాలనే సంకల్పంతో న్యాయవాద వృత్తిని వదిలి రాజకీయాలు ఎప్పుడు అడుగులు వేశాడు. దీంతో ఒకవైపు వేం నరేందర్ రెడ్డి తో తన అనుబంధాన్ని పటిష్టపరుస్తూనే, మరోవైపు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు భరత్ చందర్ రెడ్డి కి అత్యంత నమ్మకస్తుడిగా ఎదిగాడు. డాక్టర్ మురళి నాయక్ ఎమ్మెల్యే కావడం కోసం భరత్ చంద్ర రెడ్డి తో కలిసి అడుగులు వేశాడు. అనేక విధాలుగా సలహాలు ఇచ్చాడు వాటిని పాటించారు కూడా అదే స్థాయిలోనే ఫలితాలు కూడా వచ్చాయి. పార్టీలో మంచి గుర్తింపు ఉన్న నాయకుడిగా ఎదుగుతున్నాడు. రాష్ట్ర టీపీసీసీ అధికార ప్రతినిధిగా ఉదయను పార్టీ నియమించింది జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో చైర్మన్ గా ఉదయ్ చందర్ పేరు దాదాపుగా ఖరారు అయినట్లుగానే ప్రచారం జరిగిన విషయం విధితమే. అందుకు కారణం కూడా లేకపోలేదు ఒకవైపు జిల్లా అధ్యక్షుడికి మరోవైపు వేం నరేందర్ రెడ్డి కి, ఎమ్మెల్యేకు ఈ ముగ్గురికి ఆప్తుడుగా ఉండటం ప్రజల్లో కూడా మంచి గుర్తింపు పొందడం వల్ల అవకాశాలన్నీ ఆయన వైపే వెళ్ళాయి. కానీ దురదృష్టం వెంటాడింది పరలోకానికి తీసుకుపోయింది. ఉదయ్ మృతి తమ కుటుంబ సభ్యుల్లో ఒకరిని కోల్పోయిన మనే రీతిలో భావించిన అనేకమంది ఆ మృతదేహాన్ని చూసి కన్నీరు పెట్టారు. సూర్యకిరణాలు రాకముందే ఉదయ్ అస్తమించాడు.ఉదయ్ మరణం ప్రధానంగా కాంగ్రెస్ పార్టీకి వేం నరేందర్ రెడ్డి కి తీరని లోటు ఉదయ్ మృతి చెందాడ నే వార్త విన్న వెంటనే జిల్లాలోని అన్ని రాజకీయ పార్టీల నాయకులు కార్యకర్తలు భారీగా తరలివచ్చి నివాళులర్పించారు. ఎమ్మెల్యేడాక్టర్ మురళి నాయక్,ఎమ్మెల్సీ తక్కల్లపల్లి రవీందర్రావు, మున్సిపల్ చైర్మన్ రామ్మోహన్ రెడ్డి , టీయూడబ్ల్యూజే హెచ్ వన్ ఫోర్ త్రీ జిల్లా కన్వీనర్ మద్దినేని గుట్టయ్య,సిపిఐ సిపిఎం బిజెపి న్యూ డెమోక్రసీ, మాస్ లైన్, కుల సంఘాలు జర్నలిస్టు సంఘాలు, విద్యార్థి సంఘాలు, ఉద్యోగ సంఘాలు, భారీగా తరలివచ్చి కడసారిగా నివాళులర్పించారు. వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, పాడే మోశారు. చివరగా శ్రద్ధాంజలి ఘటించారు. ఒక మంచి మనిషిని కోల్పోయామని శవయాత్రలో పాల్గొన్న ప్రజలు బరువెక్కిన గుండెతో కన్నీటితో వీడ్కోలు పలికారు జోహార్ ఉదయ్ చందర్ అంటూ నినాదాలు చేశారు. మిత్రమా ఈ జన్మకు ఇక సెలవు

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

◆ పూలమాలలు వేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం

**కురవి అక్టోబర్ 2 నవభూమి :** మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కురవిమండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. తొలుత కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంబటి వీరభద్రం గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరభద్రం మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి మహాత్మా గాంధీ గొప్ప నాయకుడని న్యాయశాస్త్ర గ్రాడ్యుయేట్ గొప్ప చదువులు చదివి జైనమతాన్ని అనుసరించేవారని అన్నారు. గాంధీ భారతదేశంలోని వివిధ ప్రాంతాలలో పర్యటించి దేశప్రజలను చైతన్యవంతులను చేసి బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా పోరాడారన్నారు. గుజరాత్ రాజధాని నగరమైన అహ్మదాబాద్‌లో 1951లో అన్ని కులాలు, మతాల వారికి ఉమ్మడిగా ఉండే ఆశ్రమాన్ని స్థాపించాడని, ఈ ఆశ్రమంలో ఆయన మంచి జీవితాన్ని గడిపారని తెలిపారు. 1932లో, అంటరానివారిని వేరు చేయాలనే బ్రిటిష్ వారి నిర్ణయాన్ని కాపాడేందుకు గాంధీజీ 6 రోజుల



నిరాహార దీక్ష చేపట్టారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం అనంతరం ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి ఆవేరే మోహన్ రావు, పట్టణ అధ్యక్షులు నారాయణ రాజేందర్, డోర్నకల్ యువజన కాంగ్రెస్ నాయకులు ఇస్లావత్ సుధాకర్ నాయక్, చిన్నం గణేష్ ,మాజీ గుడి చైర్మన్ రాము నాయక్ ,మాజీ సర్పంచ్ తుకారం నాయక్, బాదే వీరభద్రం, మీర్యాల లక్ష్మయ్య ,బెడద వీరభద్రం, ఆనందం ,కామెళ్ళ వీరన్న, వినయ్ ,శరత్ ,శ్రీధర్, సుమన్ ,తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మహాత్మా సమాజం మరిచింది నిన్ను మందు మాంసాన్ని మరువలేదు



**వికారాబాద్ అక్టోబర్ 2 నవ భూమి జిల్లా ప్రతినిధి :** దేశానికి స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన చివరికి ప్రాణ త్యాగం సైతం చేసిన జాతిపిత మహాత్మా గాంధీ జయంతి రోజున మందు మాంసం దుకాణాలు తెరవకూడదు అని నిబంధనలు ప్రభుత్వ ఆదేశాలు ఉన్నప్పటికీ గ్రామాల్లో పెత్తర అమావాస్య పెద్దల పండుగ పేరుతో మహాత్ముని ఆశయాలను మర్చిపోయారు మహాత్మా మరిచింది నిన్ను మందు మాంసాన్ని కాదని ప్రజ లు నిరూపించారు మోమిన్ పేట్ మండల పరిధిలో పలు గ్రామాల్లో గుట్టు చప్పుడు కాకుండా వైన్స్ యజమానులు బెల్ట్ షాపు యజమానులు అధిక ధరలకు విక్రయాలు కొనసాగించారు మాంసాన్ని కూడా గ్రామాల్లో చాటుగా విక్రయించారు దీంతో సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరించారు దీంతో గాంధీ జయంతి రోజున మందు మాంసం విక్రయాలు ఏమిటని ప్రజలు చర్చించుకుంటున్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి వేడుకలు

### సత్యం,అహింస అస్త్రాలుగా చేసుకుని దేశానికి స్వాతంత్రం సాధించిన గొప్ప మహనీయుడు మహాత్మగాంధీ: డాక్టర్.మౌనిక



**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి:** కాటారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాటారం వైద్యాధికారి డాక్టర్. మౌనిక జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు.ఆంగ్లేయులతో పోరాడి నెత్తురు చిందించి దేశ స్వాతంత్రం కోసం హింసకు గురైన ఇలలో పుట్టిన మహాత్మ మన జాతిపిత అని సూచించారు.సత్యం అహింస అస్త్రాలుగా చేసుకొని దేశానికి స్వాతంత్రం సాధించిన మహనీయుడు మన మహాత్మాగాంధీ అని కొనియాడారు.హింసతో సాధించిన గెలుపు కన్నా అహింసతో సాధించిన విజయం ఎంతో గొప్పది అని మహాత్మా గాంధీ గారు మనకు తెలియ జేశారని,మహాత్మా గాంధీజీ గారు చూపిన బాట లోనే మనమందరము నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాటా రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్.మౌనిక, ఏంఎల్ఏచ్ పి డాక్టర్.తిరుపతి రెడ్డి,డాక్టర్.ప్రియాంక,ఫార్మసిస్ట్ రషియా,ల్యాబ్ టెక్నీషియన్ సాగర్,మేల్ స్టాఫ్ నర్స్ వైభవ్,ఏఎన్ఎం జె.శ్యామల,ఎక్రేస్ టెక్నీషియన్ మెర్సీ,రాజేశ్వరి,సమ్మక్క,స్వరూప,రాణి, పద్మ ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ 155వ జయంతి వేడుకలు

**కౌడిపల్లి (నవభూమి) :** జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని మండల సమైక్య ఆధ్వర్యంలో అకౌంటెంట్ తులసి, ఆపరేటర్ శ్రీనివాస్ చారి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మహాత్ముని స్ఫూర్తిగా తీసుకొని యువత ముందుకు నడవాలన్నారు. శాంతియుత మార్గం ద్వారానే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### గాంధీజీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం తీసుకువచ్చే విధంగా

# ప్రతి ఒక్కరూ చర్యలు తీసుకోవాలి

- గాంధీ జయంతి సందర్భంగా మొరంగాపల్లి గ్రామంలో శ్రమదానం పంచాయతీ
- కార్మికులకు సన్మానం చేయడం సంతోషకరం
- మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్





**వికారాబాద్ అక్టోబర్ 2 నవ భూమి జిల్లా ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్నా గ్రామ స్వరాజ్యం తీసుకురావాలంటే గ్రామంలోని యువతి యువకులు ముందుకు వచ్చి ప్రభుత్వ అధికారులకు సహకరిస్తే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు బుధవారం వికారాబాద్ నియోజకవర్గంలోని మొరంగపల్లి గ్రామంలో గ్రామస్తులు యువతి యువకులు శృమా దాన కార్యక్రమం నిర్వహించారు అనంతరం జాతృత మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందిని అంగన్వాడీ కార్యకర్తలను ఆశా వర్కర్లను ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి కే రాణి పంచాయతీ కారోబార్ మొల్లయ్య ఏ ఎన్ ఎం భారతి ఆశా వర్కర్లు జయమ్మ యాదమ్మ అంగన్వాడి టీచర్లు శ్రీ కళ జయప్రద ఫీల్డ్ అసిస్టెంట్ ఎస్ బుచ్చయ్య నరసింహారెడ్డి గ్రామపంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

### సుదీర్ఘ విరామం తర్వాత ఎట్టకేలకు ఎస్బిఐ ఎటిఎం

# దొంగతనాన్ని ఛేదించిన పోలీస్ శాఖ

- నిందితులపై ఆరు నెలలుగా నిఘా పెట్టిన పోలీస్ శాఖ...
- నిందితులను చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు..
- ప్రధాన నిందితుడితో దొంగతనం ఎలా చేశారని అంశంపై అతడితో మరల చిత్రీకరించిన పోలీసులు...
- నేరస్తులను పట్టుకున్నారని వార్త తెలియడంతో సంతోషించిన మండల ప్రజలు..
- ఇలాంటివి పునర్వృతం కాకుండా కఠిన చర్యలు చేపట్టాలని పోలీసులకు ప్రజల విజ్ఞప్తి..






**బయ్యారం అక్టోబర్ 2 నవ భూమి :** మహబూబాబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో గత ఆరు నెలల క్రితం మహబూబాబాద్ టు భద్రాచలం ప్రధాన రహదారిపై ఎస్బిఐ ఎటిఎం చోరీకి గురువు కావడం మండల ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపాటు గురిచేసింది. ఆ దొంగతనం ఎవరు చేశారు ఎలా చేశారు అనే కోణంలో పోలీస్ శాఖ ఎంతో చాకచక్యంగా వ్యవహరించి అన్ని ఆధారాలు సేకరించి సుదీర్ఘ విరామం తర్వాత నిందితులను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం.దొంగతనం చేసిన నిందితులలో ప్రధాన నిందితుడు అబ్దుల్ గనిని చోరీ చేసిన ఏటీఎం కి తీసుకొచ్చి దొంగతనంలో ఏ,ఏ కోణాలలో చేశారో, మరల చేసి చూపించాలని పోలీసులు అతని చెప్పగా, పోలీస్ ఉన్నతాధికారుల సమక్షంలోనే ఆరోజు రాత్రి ఏ సమయంలో ఎలా వచ్చారో,ఎన్ని గంటలకు రెక్కీ ఆపరేషన్ నిర్వహించారో అనే విషయాన్ని ఉన్నత అధికారులకు వివరిస్తూ ఏటీఎంలోకి ఎలా చొరబడ్డామో ఏటీఎంలో ఉన్న మిషన్, లాకర్లను అత్యాధునిక పరికరాలను ఉపయోగించి ఎలా కట్ చేశారో అనేది విషయాన్ని పోలీసులకు కళ్ళ కట్టినట్టుగా చూపించాడు. ప్రధాని నిందితుడు అబ్దుల్ గని దొంగతనం పని తీరును చూసి పోలీసులు ఒక్కింత ఆశ్చర్యాన్ని గురి అయ్యారు. ఇలాంటి నేరాలు ఎక్కడెక్కడ చేస్తున్నారు,ఎందుకు చేస్తున్నారని విషయంపై ఆరా తీస్తున్నట్లు పోలీసులు ఈ సందర్భంగా తెలియజేశారు. ఎస్బిఐ ఏటీఎం దొంగతనానికి పాల్పడ్డ నిందితులను పోలీసులు అరెస్టు చేశారనే విషయాన్ని తెలుసుకున్న మండల ప్రజలు పోలీసుల పనితీరును చూసి సంతోషాన్ని వ్యక్తపరిచారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు కఠిన చర్యలు తీసుకోవాలని నిందితులు కాజేసిన డబ్బును రికవరీ చేసి బ్యాంకులో జమ చేసి ప్రజల డబ్బును ప్రజలకు చేర్చాలని స్థానిక ప్రజలు కోరారు..

## గాంధీ ఆశయాలు ఆదర్శంగా తీసుకోవాలి

### మొరంగపల్లి పంచాయతీ సెక్రెటరీ రాణి



**నవభూమి మోమిన్ పెట్. ప్రతినిధి :** మోమింపేట మండల పరిధిలో మొరంగపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ ఆవరణలో సత్యగ్రహ దీక్షతో దేశ స్వతంత్రం కోసంపోరాటం చేసిన మహానీయుడు గాంధీజీ అని ఆయన ఆషాయల్ ఆదర్శంగా తీసుకోవాలని.మొరంగపల్లి గ్రామ పంచాయతీ సెక్రటరీ రాణి,మోమిణపేట మాజీ ఎంపీపీ ఓగు.మలయ్య గ్రామంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అదేవిదంగా పరిశు కార్మికులకు మన గ్రామం మనం పరిశుభ్రంగా ఉంచుకోవాలని పరిశుభ్రత ముఖ్యమనిపంచాయతీ కార్మికులకు నర్సింలు, బాబు, మొగులయ్య, సాయిలు లకు శాలువా పూలమాలతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఫిల్డ్ అస్టెంట్ బుచ్చయ్య, ఆశ వర్కర్ల జయసుధ, యాదమ్మ, అంగన్వాడీ టీచర్స్ జయప్రద, శుభనరెడ్డి గ్రామ కారోబార్ మొలయ్య, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

## 7న మెదక్ ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు

### 10 వేల మంది మహిళలకు పట్టు చీరల పంపిణీ

### మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్



**మెదక్ ప్రతినిధి నవభూమి :**మెదక్ జిల్లా కేంద్రంలో ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు ఈ నెల 7న నిర్వహిస్తున్నట్లు మెదక్ ఎమ్మెల్యే రోహిత్ రావు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మెదక్ పట్టణంలోని బాలుర జూనియర్ కళాశాల్లో ఎంఎస్ఎస్ఓ ఆధ్వర్యంలో బతుకమ్మ ఉత్సవాలు నిర్వహించను న్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంఎస్ఎస్ ఓ ఆధ్వర్యంలోపదివేల మంది ఆడపడుచులకు పట్టుచీరలను అందజేయనున్నట్లు ఆయన వెల్లడించారు. కావున మహిళలు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## మహాత్ముని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి ఎంపీడీవో విజయలక్ష్మి

**వికారాబాద్ అక్టోబర్ 2 నవభూమి జిల్లా ప్రతినిధి :** జాతిపిత మహాత్మా గాంధీ ఆసియా సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని మోమిన్ పేట ఎంపీడీవో విజయలక్ష్మి పేర్కొన్నారు బుధవారం గాంధీ జయంతి పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి నివాళు లు అర్పించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరిసరాల్లో ఉన్న పిచ్చి మొక్కలు ముళ్ళ పొదలు తొలగించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి సౌజన్య ఎంపీ ఓ యాదగిరి సీనియర్ అసిస్టెంట్ మన్మోహన్ రెడ్డి హరీష్ వెంకట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు





# ప్రైవేట్ స్కూల్లో ఫీజుల జూలుం

- ఫీజులు కట్టలేదని విద్యార్థులను నిర్బదించిన యాజమాన్యం...
- ఫీజులు పండుగ తర్వాత కడతామని చెప్పిన వినిపించుకొని కారస్పాడెంట్...
- దూర ప్రాంతాలకు వెళ్లాలని వేడుకున్నా విద్యార్థులను వదలని వైనం...
- దింతో స్కూల్ యాజమాన్యంతో వాగ్వాదానికి దిగిన తల్లిదండ్రుల ..
- మీడియాకు వాయిస్ ఇచ్చారని విద్యార్థులను పెట్టె బుక్కులతో స్కూల్ నుండి ఇంటికి పంపిస్తున్న ప్రిన్సిపాల్....
- సంబంధిత జిల్లా ఇంచార్జ్ డిఈవోకి ఫిర్యాదు చేస్తే మీటింగ్‌లో ఉన్నానంటూ నిర్లక్ష్యపు సమాధానం....





**మహబూబాబాద్ జిల్లా.నవభూమి అక్టోబర్ 02 :** మహబూబాబాద్ మండల పరిధిలోని జమాండ్లపల్లి స్కూల్లో దసరా పండుగ సెలవుల నేపథ్యంలో అమాయక విద్యార్థుల పట్ల అత్యంత దారుణంగా ప్రవర్తిస్తున్న తీరు చూస్తుంటే విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి స్థానికంగా ఉన్న ప్రజల నుంచి తీవ్రమైన అసహాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. విద్యా భారతి పాఠశాలలో చదివే విద్యార్థులందరూ తమ తమ ఫీజులు మొత్తం కడితేనే ఇండ్లకు పంపిస్తామని విద్యార్థులను ప్రత్యేకమైన గదిలో బంధించి వారిని బయటికి రానివ్వకుండా పలువురి యాజమాన్య సిబ్బందిని కాపలాగా పెట్టి వచ్చిన పేరెంట్స్ పై అజమాయాషి ప్రదర్శిస్తున్నారు. మీ పిల్లల ఫీజులు మొత్తం కడితేనే మీ పిల్లల్ని దసరా సెలవులకు పంపిస్తాం లేదంటే ఇక్కడే ఉంచేస్తామని సిగ్గుగా చెప్పడంతో అక్కడికి వచ్చిన విద్యార్థిని తల్లిదండ్రులు ఆశ్చర్యాన్ని గురయ్యారు. సెలవులకి తమ పిల్లల్ని ఇంటికి తీసుకొస్తున్న పిల్లల్ని ఆపేసరికి ఏమి పాలు పోక ఫీజులు చెల్లించలేని పరిస్థితి లేక తీవ్ర ఆవేదనకు గురయ్యారు. యాజమాన్యంతో దసరా సెలవు అనంతరం మీ ఫీజులు మీకు చెల్లిస్తామని వేడుకున్న కనికరించి యజమాన్యం కఠినంగా వ్యవహరిస్తూ ఫీజులు కడితేనే పంపిస్తాం లేదంటే లేదంటూ కరాకండిగా యాజమాన్యం చెప్తుంటే తట్టుకోలేక కొంతమంది విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు స్థానికంగా ఉన్న విలేకరులను పాఠశాల వద్దకు పిలువగా అక్కడికి వచ్చిన విలేకరులు తల్లిదండ్రులను అసలు విషయం ఏంటని ఆరా తీయగా అక్కడికి వెంటనే చేరుకునే యాజమాన్యం మీరెవరు ఇక్కడికి రావడానికి మీకేమైనా బుద్ధి ఉందా అంటూ స్థానికంగా ఉన్న విలేకరులపై దుర్భాషలాడుతూ,వారిపై తిరుగుబాటు చేయడానికి యత్నించారు. స్కూలు విషయాలు విలేకరులకు ఎందుకు సమాచారం ఇచ్చామని పలువురు తల్లిదండ్రుల పిల్లలను హాస్టల్లో స్కూల్లో ఉన్న వస్తువులను ఇచ్చి మా స్కూల్లో మీరు చదవడానికి వీల్లేదు ఇంకోసారి మా స్కూల్ కి వస్తే మీ పైన చర్యలు తీసుకుంటామని తల్లిదండ్రులను చెట్టుకు కట్టేసి కొడతామని బెదిరింపులకు పాల్పడడంతో తల్లిదండ్రులకు ఒక్కసారిగా భయకంపితులయ్యారు.ఇదే విషయం స్థానికంగా ప్రజలకు తెలియడంతో ఓ బాధ్యత యూతమైన వృత్తిలో ఉండి ఇలా చంపుతాము చెట్టు కట్టేసి కొడతాం పాఠశాల నుంచి పంపించేస్తాం అనడం ఎంతవరకు సమంజసమని ప్రజల ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. ఇదే అంశాన్ని జిల్లా విద్య శాఖ అధికారికి ం ఎంవోలకు సమాచారం అందించగా మా దృష్టికి ఇప్పుడే వచ్చింది దీనిపై అన్ని కోనాల్లో ఆరా తీసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని టెలిఫోన్ సంభాషణలో తెలియజేశారు.

# హొంగార్డ్ గోపాల్‌కు మెరుగైన చికిత్స

- చికిత్సకు ఖర్చు ప్రభుత్వమే భరిస్తుంది...జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు
- ఏఐజి ఆసుపత్రిలో హొంగార్డ్ గోపాల్ ను పరామర్శించిన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ



**సంగారెడ్డి బ్యూరో నవ భూమి:**మల్కాపూర్ పెద్ద చెరువు వద్ద అక్రమ కట్టడాల కూల్చివేత సమయంలో అనుకోకుండా జరిగిన ప్రమాదంలో హొంగార్డ్ గోపాల్‌కు గాయాలు కావడంతో సంగారెడ్డి లోని ప్రముఖ ఆసుపత్రి కి తరలించడం జరిగింది . జిల్లా ఎస్పీ రూపేష్ ఆ ఆసుపత్రికి వెళ్లి హొమ్ గార్డ్ ను పరిశీలించి అతన్ని వెంటనే గచ్చిబౌలి లోని ఏజీ ఆసుపత్రికి తరలించడం జరిగిందని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు.బుధవారం ఏ ఐ జి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోపాల్ ను జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు, ఎస్పీ రూపేష్ పరామర్శించారు. గోపాల్‌కు అందుతున్న చికిత్సపై వారు ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డితో చర్చలు జరిపారు. గోపాల్‌కు మెరుగైన వైద్యం అందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆసుపత్రి వైద్యులు గోపాల్ త్వరగా కోలుకుంటారని, రెండు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు హొంగార్డు గోపాల్‌కు జరిగే అన్ని వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరిస్తుందని కలెక్టర్ తెలిపారు. ఆసుపత్రి యాజమాన్యంతో , న్యూ రో సర్జన్ డాక్టర్లతోనూ జిల్లా వైద్యాధికారులు ఎప్పటికప్పుడు చర్చలు జరిపి, గోపాల్ ఆరోగ్య పరిస్థితిని ఆయనకు అవసరమైన అన్ని చికిత్సలు అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. గోపాల్ కు పూర్తి ఆరోగ్యానికి అవసరమైన అన్ని సేవలను ప్రభుత్వం అందిస్తుందని స్పష్టం చేశారు. ఆయనకు అవసరమైన స్పీచ్ థెరపీ మరియు ఫిజియోథెరపీ వంటి సదుపాయాలు కూడా ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుందని తెలిపారు. ప్రభుత్వం వారి కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటుందని కలెక్టర్ అన్నారు . గోపాల్ ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు సమాచారం తెలుసుకుంటూ, ఆయన్ను పూర్తిగా కోలుకునే వరకు అన్ని సౌకర్యాలు అందిస్తామని స్పష్టం చేశారు.జిల్లా ఎస్పీ రూపేష్ మాట్లాడుతూగోపాల్ ఆరోగ్య విషయమై ఎస్ఐ స్థాయి అధికారిచే నిత్యం పర్యావేక్షిస్తూ, ఎప్పటికప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని తెలుసుకోవడం జరుగుతుందని, పోలీసు శాఖ అతనికి అన్ని రకాలుగా అండగా ఉంటుందని, సిబ్బంది సంక్షేమానికి మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందని జిల్లా ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్యధికారిణి గాయత్రి, ఏ ఐ జి ఆసుపత్రి వైద్యులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడారంగంలో అవకాశాలను యువత వినియోగించుకోవాలి

### మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ సుధాకర్ రెడ్డి



**వికారాబాద్ అక్టోబర్ 2 నవ భూమి జిల్లా ప్రతినిధి :** 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అఫ్ ఇండియా వికారాబాద్ డిస్ట్రిక్ట్ వారి ఆధ్వర్యంలో వికారాబాద్ బ్లాక్ గ్రౌండ్స్ లో అండర్ 14 క్రికెట్ టోర్నమెంట్ కార్యక్రమంలో ముఖ్యఅతిధిగా హాజరైన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి ఈ సందర్భంగా క్రీడాకారులతో ఆత్మీయ కరచలనం చేసి టాస్ వేసి టోర్నమెంట్ ను ప్రారంభించిన సుధాకర్ రెడ్డి గారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రెడ్యానాయక్ కౌన్సిలర్ వేణుగోపాల్ రెడ్డి శ్రీనివాస్ ముదిరాజ్ అదేవిదంగా టోర్నమెంట్ నిర్వాహకులు మరియు వివిధ పాఠశాలలకు చెందిన పి ఈ టి ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు కొట్టే శ్రీశైలంను పరామర్శించిన ఐటీ మంత్రి శ్రీధర్ బాబు



**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి :**జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం గారెపల్లిలో సువిద్య పాఠశాల వ్యవస్థాపకులు, జర్నలిస్టు కొట్టే శ్రీశైలం పటేల్ ను బుధవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పరామర్శించారు.ఇటీవల కొట్టే శ్రీశైలం తల్లి బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం గారెపల్లి లోనీ సువిద్య స్కూల్ లో కొట్టే శ్రీశైలం కుటుంబ సభ్యులను మంత్రి శ్రీధర్ బాబు ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.బుచ్చమ్మ కుమారులను పేరు పేరునా విచారించారు.మంత్రి శ్రీధర్ బాబు వెంట మహాదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాబు గౌడ్,కాటారం మాజీ ఉప సర్పంచి నాయిని శ్రీనివాస్ ముదిరాజ్, మహాముత్తారం మాజీ జెడ్పిటిసి మడిపల్లి సమ్మయ్య ఉన్నారు.

## అనారోగ్యంతో చికిత్సపొందుతున్న నరేష్ రెడ్డిని పర్రామర్శించిన కడియం

### మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే.కడియం.శ్రీహరి

**జనగామ(నవభూమి ప్రతినిధి) అక్టోబర్(2) :**కాంగ్రెస్ పార్టీ సీనియర్నాయకులు, డోర్న కల్ నియోజకవర్గ పురుషోతమయ్య గూడెం వాస్తవ్యులు నూకల నరేశ్రెడ్డిఅనారోగ్యంతో హైదరాబాద్లోని స్టార్ హాస్పిటల్లో చికిత్సతీసు కుంటున్నారు.ఈనేపథ్యంలో వారి కుటుంబ సభ్యులను మాజీఉపముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ఎమ్మెల్యే కడియం.శ్రీహరి బుధ వారం కలసి పరామర్శించారు. నరేష్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని వైద్యానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు నరేష్ రెడ్డి కుమారుడు అభినవ రెడ్డితో ఎమ్మెల్యే మాట్లాడితెలుసుకున్నారు.ఈకార్యక్రమంలో ఎంపీరఘురాంరెడ్డి,డోర్నకల్ఎమ్మెల్యేరాంచం ద్రునాయక్ లు పాల్గొన్నారు.

## గాంధీ విగ్రహానికి పూలమాలలు

**చొప్పదండి, అక్టోబర్ 2( నవ భూమి) :** గాంధీ జయంతి సందర్భంగా మున్సిపల్ కమిషనర్ నాగరాజు ఆధ్వర్యంలో గాంధీ విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ నీరజ, వైస్ చైర్మన్ విజయలక్ష్మి, నాయకులు సాంబయ్య, గంగయ్య, కృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.



### కాటారంలో వైభవంగా

# మహాత్మగాంధీ విగ్రహ ఆవిష్కరణ

- ముఖ్య అతిథిగా పాల్గొని విగ్రహ ఆవిష్కరణ చేసిన తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు









**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి :**కాటారం మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మగాంధీ విగ్రహాన్ని గాంధీ జయంతి పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా బుధవారం విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి,స్వీట్లు,పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ... మహాత్మా గాంధీ స్వాతంత్రం కోసం సత్యాగ్రహం, ఖిలాఫత్ ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం,ఇంకా దండి మార్చ్ వంటి అనేక ముఖ్యమైన ఉద్యమాలకు నాయకత్వం వహించారు.ఆయన ఎల్లప్పుడూ తన ఉద్యమానికి అహింస మార్గాన్ని ఎన్నుకున్నాడు. అలాగే హిందూ-ముస్లిం ఐక్యతను పెంపొందించడానికి నిరంతరం కృషి చేశాడు.స్వాతంత్రం అనంతరం గాంధీజీ సామాజిక, ఆర్థిక సంస్కరణల కోసం కృషి చేస్తూనే ఉన్నారు.ఆయన శాంతి, సామరస్యాన్ని పెంపొందించడానికి అనేక ప్రయత్నాలు చేసాడు. అలాగే సత్యం,నిగ్రహం,అహింస మార్గాన్ని అనుసరించేలా ప్రజలను ప్రేరేపించాడు.మహాత్మా గాంధీ జీవితం సరళతకు ప్రతీక.అతను ఎల్లప్పుడూ సాధారణ జీవితాన్ని గడపాలని నిర్ణయించుకున్నారు. అందుకనే ధోతి ధరించి ఆశ్రమంలో నివసించడం ద్వారా సాదాసీదా జీవితం గడిపారు.ఈ కారణంగా ప్రజలు ఆయనను 'బాపు' అని ముద్దుగా పిలుచుకోవడం ప్రారంభించారు.ఇకపోతే మహాత్మా గాంధీకి 'జాతి పితామహుడు' గౌరవాన్ని అందించిన మొదటి వ్యక్తి సుభాష్ చంద్రబోస్ అని అన్నారు.గాంధీజీ నాయకత్వానికి,దేశాన్ని ఏకం చేసినందుకు గానూ ఆయనకు ఈ బిరుదు ఇచ్చారని అప్పటి నుంచి ఆయన 'జాతి పితామహుడు'గా గౌరవించ పడ్డారని అని అన్నారు. కాటారం మండల కేంద్రంలో పేద ప్రజలకు ఉపయోగపడేలా ఒక పెద్ద ఫంక్షన్ హాల్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మండలానికి సంబంధించిన 100 మంది మహిళలకు ఉపాధి హామీలో బాగంగా శిక్షణ ఇచ్చి స్వంత ఖర్చులతో ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.వర్తక సంఘం కమ్యూనిటీ హాల్,ఆర్యవైశ్య సంఘం కమ్యూనిటీ హాల్ కొరకు కూడా ప్రతిపాదన చేస్తానని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పై వచ్చిన వారి నుండి అభ్యర్థనలు స్వీకరించారు.ఈ కార్యక్ర మంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే,కాటారం డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి, కాటారం సీఐ,కాటారం ఎస్ఐ మ్యాక అభినవ్, ఆడిశనల్ కలెక్టర్ విజయలక్ష్మి, రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,జిల్లా ఆర్యవైశ్య మహాసభ పెద్దలు సిరుప అనిల్,అయిత రమేష్,తహసీల్దార్ నాగరాజు, ఎంపిడిఓ ఆడ్డూరి బాబు,మండల ప్రత్యేక అధికారి సంజీవరావు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు,ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్

# బోర్డ్ 1:10 స్టాక్ స్ప్లిట్‌ని ఆమోదించింది

**హైదరాబాద్, 02 అక్టోబర్(నవభూమి) ::** కెమికల్ మరియు ఫార్మాస్యూటికల్ వ్యాపారంలో నిమగ్నమైన ప్రముఖ పేరు సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్, కంపెనీ యొక్క ఈక్విటీ షేర్లను సబ్-డివిజన్ / స్ప్లిట్, అంటే 1 షేరును 10గా విభజించే ప్రతిపాదనను బోర్డు ఆమోదించినట్లు ప్రకటించింది. షేర్లు, వాటాదారుల ఆమోదానికి లోబడి మరియు అవసరమైన ఇతర ఆమోదాలకు లోబడి ఉంటాయి.ఇటీవల, కంపెనీ ఒక కొత్త అనుబంధ సంస్థ "సుదర్శన్ మావెన్ ఫార్మా ప్రైవేట్ లిమిటెడ్"ను చేర్చింది. అనుబంధ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం అన్ని రకాల ఔషధాలు, ఆరోగ్య సంరక్షణ, ఆయుర్వేద మరియు ఆహార సప్లిమెంట్ ఉత్పత్తులను తయారు చేయడం, రూపొందించడం, ప్రాసెస్ చేయడం, అభివృద్ధి చేయడం, మెరుగుపరచడం, దిగుమతి చేయడం, ఎగుమతి చేయడం. ఇతర విభిన్న ఉత్పత్తుల మధ్య.అంతకుముందు, జూలైలో, కంపెనీ ప్రమోటర్లకు కన్వర్టిబుల్ వారెంట్ల జారీ ద్వారా నిధుల సమీకరణకు కంపెనీ ఆమోదం తెలిపింది.

సుదర్శన్ ఫార్మా ఇండస్ట్రీస్ లిమిటెడ్ (స్పిల్), రసాయన మరియు ఔషధ పరిశ్రమలలో ప్రముఖ పేరుగా ఎదిగింది. దాని ప్రమోటర్లు, హేమల్ వి .మెహతా మరియు సచిన్ వి మెహతా నేతృత్వంలో, సమిష్టిగా 25 సంవత్సరాల పరిశ్రమ అనుభవాన్ని కలిగి ఉన్నారు, స్టిల్ స్పెషాలిటీ కెమికల్స్ మరియు బల్క్ డ్రగ్స్‌లో బలమైన పునాదిని ఏర్పాటు చేసింది. సమగ్ర రసాయన మరియు ఔషధ కంపెనీని సృష్టించడం కోసం వారి దృష్టి సంస్థ యొక్క వృద్ధికి ఆజ్యం పోసింది మరియు విశ్వసనీయత మరియు ఆవిష్కరణల కోసం ఖ్యాతిని నిర్మించింది.

# మహాత్మగాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళూలర్పించిన జడ్జి

**జనగామ(నవభూమి ప్రతినిధి) అక్టోబర్ 2 :** మహాత్మగాంధీ చిత్రపటానికిజిల్లాన్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్ పూలమాలలువేసి ఘననివాళులు అర్పించారు.మహాత్మ గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం జడ్జి సబ్జైలునుసందర్శించారు.అనంతర ఖైదీలతో అక్టోబర్ రెండవ తారీకు ప్రత్యేకత గురించి వివరించారు.మహాత్మాగాంధీ ఆచ రించిన సూత్రాలపైవివరించారు.అసత్యము ఆడరాదని, ఎల్లప్పుడూ సత్యమునే పలక వలెనని తాను నమ్మిన సిద్ధాంతాన్ని చివర వరకుగాంధీఆచరించారన్నారు.అదేవిధంగా ఇక్కడున్న వాళు ఇతరులనుద్వేషించకుండా కోపాన్నిఅదుపులోఉంచుకోవాలనిఅన్నారు. ప్రతినేరానికి కారణము అధిక ఆశ, కోపము, మైండ్ క%శీ%ట్రోల్ లేకపోవటమన్నారు.రోజు మెడిటేషన్(ధ్యానం)చేయాలని దాని ద్వారా మైండ్ను కంట్రోల్ చేసుకోగలుగుతారన్నారు.విచారణలో ఉన్న ఖైదీలను ఉద్దేశించి మీరు నేరస్తులు కారని నేరము మోపబడిన వారు మాత్రమేనని ,జైల్లోఉన్న ఖైదీలసంఖ్య చాలా వరకు తగ్గారన్నారు. సత్వర న్యాయం జరుగుట వలన జైల్లోఖైదీలసంఖ్య తగ్గిందన్నారు బెయిల్ గ్రాంట్ అయినా డబ్బులు కట్టలేని పేద ఖైదీలు ఉంటే మాదృష్టికి వస్తే అలాంటి వారికి సత్వరమే రిలీజ్ అవ్వటానికి తగు ఏర్పాట్లుచేస్తామని అన్నారు.ఈకార్యక్రమం ముగింపులో మహాత్మాగాంధీ జయంతిసంద ర్భంగా సబ్జైల్లో ఖైదీలకు గేమ్స్ పెట్టడం జరి గిందన్నారు.మొదటిబహుమతి రెండోబహు మతి అందుకున్న వారికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జ్ విక్రమ్ చేతులమీదుగా అందజేయడం జరిగినదన్నారు. ఈ కార్యక్రమానికి సబ్ జైల్ సూపర్డెంట్ కృష్ణ కాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా జయంతి



**రామకృష్ణాపూర్ అక్టోబరు 02 నవభూమి:** మహాత్మా గాంధీ జయంతిని బుధవారం క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.మహాత్మా గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ జంగం కళ, మున్సిపల్ మేనేజర్ స్వామి మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఆశయాలను ప్రతి ఒక్కరు నడుచుకోవాలని కోరారు.అనంతరం స్వచ్చతా హి సేవ కార్యక్రమమంలో భాగంగా కౌన్సిల్ సభ్యులు,కార్యాలయ సిబ్బంది శ్రమదానం చేసి రోడ్లను శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిల్ సభ్యులు,కో ఆప్షన్ సభ్యులు,రెవెన్యూ ఆఫీసర్‌సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# క్యాంపు కార్యాలయంలో గాంధీ జయంతి



**చొప్పదండి, అక్టోబర్ 2 (నవ భూమి) :** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సిద్ధిస్తుందని, తన ఆశయ సాధనకై నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, కౌన్సిలర్లు కొట్టే అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపీపీ వొల్లాల కృష్ణ హరి, మార్కెట్ పాలకవర్గ సభ్యులు ఈర్ల స్వామి, పెరుమాళ్ళ రవీందర్, చుప్ప శ్రీనివాస్, చిలుక సంజీవ్, జక్కుల అనిల్ కుమార్, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్ ,నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, చీకటి కుమారస్వామి, పెద్ది రాజేందర్ దూసకైలాసపతి, గడమల్ల గంగారాం, నూనె చందు, మారం శ్రీనివాస్ యాదవ్, పెద్ది శ్రీనివాస్, దొంగరి రమేష్, కళ్యాణపు శ్రీనివాస్, జహంగీర్, ఇరుకుల్ల సంతోష్, తోట కరుణాకర్ పాల్గొన్నారు.

# మహిళల ఆర్థిక ప్రయోజనం కోసమే మహిళా శక్తి క్యాంటీన్లు

- మహదేవపూర్,కాటారం మండలాలలో మహిళా శక్తిక్యాంటీన్లు ప్రారంభం
- కాటారం మండల కేంద్రంలో మహాత్మా గాంధీ విగ్రహం ఆవిష్కరణ
- రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు
- పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి కిరణ్ ఖరే





**కాటారం,అక్టోబర్2 నవభూమి ప్రతినిది .:** మహిళల ఆర్థిక ప్రయోజనాలకు,సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి క్యాంటీన్లు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మహదేవపూర్ మండల కేంద్రం లోనీ కొమురంభీం సెంటర్ లోను,కాటారం మండలం కొత్తపల్లి వద్ద జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన మహిళా శక్తి క్యాంటీన్లు మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి ప్రారంభించారు. అనంతరం మహిళలు తయారు చేసిన వంటకాలను రుచి చూశారు. కాటారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీవిగ్రహాన్ని మంత్రి శ్రీధర్ బాబు,జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ,ఎస్పి కిరణ్ ఖరే లతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమం ద్వారా గ్రామీణ మహిళల ఆర్థిక స్వావలంబనకు ప్రోత్సాహం ఇవ్వడమే కాకుండా, సమాజంలో మహిళా శక్తిని ముందుకు తీసుకెళ్లడమే ముఖ్య ఉద్దేశ్యంగా మహిళా శక్తి కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. మహిళా శక్తి క్యాంటీన్లు గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను కల్పించడంలో ఒక పెద్ద మైలు రాయిగా నిలుస్తాయని,ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పునాది వంటిదని అన్నారు.ఈ క్యాంటీన్ల ఏర్పాటు ద్వారా మహిళలు స్వయం ఉపాధి పొందుతూ,స్థానిక ఆహార ఉత్పత్తులను ప్రోత్సహించడానికి దోహదప డతారని మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు.క్యాంటీన్ల ప్రాముఖ్యత,మహిళల జీవితాల్లో మార్పు తీసుకువచ్చే విధానాలు, మహిళా శక్తి పెంపుదలకు ఈ కార్య క్రమం ఎంతగానో తోడ్పడుతుందని అన్నారు. జిల్లాలోని మహిళలు మహిళా శక్తి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని ఆర్థికంగా ఎదగాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి,కాటారం సబ్ కలెక్టర్ మాయాంక సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,డిఆర్డిఓ అవినాష్, డిపిఓ నారాయణ రావు, మహాదేవపూర్,కాటారం మండలాల తహసిల్దార్లు,ఎంపీడీవోలు, వివిధ శాఖల అధికారులు ,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సోమన్న గారి లక్ష్మి జ్ఞాపకార్థం

# ఊరూరా బతుకమ్మ సంబరాలు

- గంగమ్మ కురువంగా గౌరమ్మ నవ్వగా బతుకమ్మ పాట విడుదల
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్
- టిపిసిసి రాష్ట్ర నాయకులు సోమన్న గారి రవీందర్ రెడ్డి, సోమన్న గారి రచన రెడ్డి,







**నర్సాపూర్ నవభూమి :** కొల్చారం మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగుల గారి మల్లేష్ గౌడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర నాయకురాలు సోమన్న గారి లక్ష్మి జ్ఞాపకార్థం ప్రతి ఏడు మాదిరిగా ఈ సంవత్సరం కూడా ఊరూరా జరిపె బతుకమ్మ చైతన్య రథంను ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేష్ గౌడ్, టిపిసిసి రాష్ట్ర నాయకులు రవిందర్ రెడ్డి, ఊరూరా ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మారెల్లి అనిల్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రి రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆనాడు లక్ష్మక్క అలుపెరగని పోరాటం చేసి ఈ రోడ్డుమీద వంటావార్పు ధర్నా రాస్తారోకాలు చేసిన జ్ఞాపకాలు నేటికీ కళ్ళ ముందు కనిపిస్తున్నాయని ఆమెకు ఆత్మ శాంతి కలగాలంటే వారి కుటుంబానికి కాంగ్రెస్ అధిష్టానం ఏ పదవి ఇచ్చినా కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ తరఫున మద్దతు తెలుపుతామని బతుకమ్మ అంటే బహుజనుల పండగ బతుకమ్మ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలను పూజించే గొప్ప సంస్కృతి తెలంగాణ సంస్కృతి అని లక్ష్మక్క పదవుల కొరకు ఆశపడలేదు బహుజనులందరూ ఏకంగా వాళ్లే బహుజన రాజ్యం సంకల్పంతోటి అక్క ముందుకెళ్లేది. అక్క ఈరోజు మన మధ్య లేకున్నా ఆమె చేసిన సేవలు కానీ ఆమె చేసిన కార్యక్రమాలు గాని బహుజన్లను చైతన్యపరిచే విధంగా ఉండేవని నర్సాపూర్ నియోజకవర్గంలో లక్ష్మక్క ఒక చిన్న ఐదు సంవత్సరాలు ఉన్న పిల్లగాడు నుంచి 60 ఏళ్ళ పైబడిన వృద్ధుల వరకు లక్ష్మక్క పేరు తెలియని వారు లేరని అనంతరం రచనా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పుట్టడం ఒక ఆడబిడ్డగా నేను గర్విస్తున్నాను చిన్నప్పటి నుంచి పట్టణ వాతావరణం లో పెరిగిన బతుకమ్మ పండుగ వస్తుందంటే ఆనందానికి అవధులు ఉండవని సంస్కృతి సంప్రదాయాలను గౌరవించే విధంగా మా కుటుంబ వాతావరణం నన్ను పెంచారని అమ్మ భౌతికంగా మన మధ్యన లేకున్నా ఎప్పుడూ మా వెంటే ఉంటుందని మరి ముఖ్యంగా బతకమ్మ పండగ వచ్చిందంటే అమ్మ ఆశయంలో ఒకటైన ఊరూరా బతుకమ్మ సంబరాలు ఆనాడు అమ్మ ఉన్న రోజు నుంచి ఈరోజు వరకు సంబరాలను అదేవిధంగా కొనసాగిస్తున్నామని మీ అందరి ఆశీర్వాదం మా కుటుంబం పైన ఎల్లప్పుడు మాపై ఉండాలని కోరుకుంటున్నాను అని అన్నారు బతుకమ్మ పండుగ సందర్భంగా గంగమ్మ కురువంగా గౌరమ్మ నవ్వగా అనే బతుకమ్మ పాటను మీ అందరి సమక్షంలో విడుదల చేయడం సంతోషంగా ఉందని అన్నారు కార్యక్రమంలో మాసాయి పేట లక్ష్మణ్,,మాజీ వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డి,మోహినొద్దీన్, మధుసూదన్ రెడ్డి, పంతులు సంఘమేశ్వర్,మాజీ సర్పంచ్ లు మన్నే శ్రీనివాస్, రమేష్, గడ్డమీది నాగరాణి నర్సింలు, బండి సుజాత రమేష్, నర్సిములు,పాండు, సొసైటీ చైర్మన్ మంద నాగయ్య, నాయిని లక్ష్మయ్య,రాయన్న, వెంకట్ రెడ్డి, లక్ష్మిపతి, కుమార్ గౌడ్ ,మల్లేష్,దుర్గేష్ గౌడ్,గౌండ కృష్ణ, అక్రమ్, యేసు ,సత్యం గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## కాలభైరవ స్వామివారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు







**కౌడిపల్లి (నవ భూమి)** :మండలంలోని వెల్మకన్న గ్రామంలో అమావాస్య ను పురస్కరించుకుని శ్రీ కాలభైరవ స్వామి వారికి పూజలు చెయ్యడం జరిగింది. అతి పురాతనమైనటువంటి కాలభైరవ స్వామి వారి ఆనవాళ్లను గమనించిన గ్రామస్తులు స్వామివారి విగ్రహం వద్ద పూజా కార్యక్రమాలను నిర్వహించి స్వామివారికి పూజారులు చేత చంద్రం అలాగే విగ్రహాలంకరణ కార్యక్రమాలను నిర్వహించారు ఈ కార్యక్రమంలో పురోహితులు ఉమాశంకర శర్మ, గ్రామ మాజీ సర్పంచ్ ఖాజిపేట రాజేందర్, మహిపాల్, బాల్ లింగం, శ్రీశైలం అప్ప, సతీష్ కుమార్, పోల రమేష్, రాకేష్, మాణిక్య రాజు, వివేక్, ప్రవళిక, నాగమణి, మరియు భక్త జనులు పాల్గొన్నారు

## అదర్శనగర్‌లో ముమ్మరంగా పారిశుధ్య పనులు

### సమస్య తెలిపిన వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్

**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిధి** :కాటారం మండల కేంద్రం లోని ఆదర్శనగర్ కాలని లో రోడ్లకు ఇరువైపులా,ఇంటి పరిసరాల్లో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు,విష క్రిమి కీటకాలు తిరుగుతున్నాయి.ఇట్టి విషయాన్ని కాటా రం గ్రామ పంచాయతీ కార్యదర్శి కి తెలువడంతో వెంటనే స్పందించిన గ్రామ కార్యదర్శి శఖీర్ ఖాన్ గ్రామ పంచాయతీ సిబ్బందితో బుధవారం రోజున పిచ్చి మొక్కలను తొలగించి,రోడ్లను శుభ్ర పరిచారు.సమస్య ఇలా తెలుప గానే వెంటనే స్పందించిన గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్ కు అదర్శనగేర్ కాలని వాసులు ధన్యవాదాలు తెలియజేసారు.పలువురు కార్యదర్శిని అభినందించారు.





## ఫ్యామిలీడిజిటల్ కార్డుకు వివరాలుపక్కాగా సేకరించాలి

- 3నుండి7వరకు సర్వే చేయడానికి
- నోడల్,స్పెషల్ అధికారుల నియామకం
- పైలట్ ప్రాజెక్టుపై కుటుంబాల ఎంపిక పూర్తి
- రెవిన్యూ,పంచాయతీ, మున్సిపల్, మెడికల్ అధికారులు సమన్వయతో పని చేయాలి
- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా



**జనగామ(నవ భూమి ప్రతినిధి) అక్టోబర్(2)** : ప్రభుత్వంఫ్యామిలీ డిజిటల్ కార్డులు జారీచేసేవివరాలను పక్కగాసేకరించేకార్యక్ర మాన్ని ప్రతిష్టత్మాకంగా తీసుకుందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా తెలిపారు. ఈసం దర్భంగా జిల్లాలోని నియోజకవర్గాల్లోఎంపిక చేసిన గ్రామాల్లో పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టిన కుటుంబ డిజిటల్ కార్డుల గుర్తింపు ప్రక్రియ సమర్ధవంతంగానిర్వర్తించాలని కలెక్టర్ సబంధిత అధికారులనుఆదేశించారు .అక్టోబర్ 3నుంచి7వరకు అయిదురోజులపాటుజరిగే ఈసర్వే ప్రక్రియని క్షేత్రస్థాయిలో అధికారులు ప్రతీఇంటికి వెళ్లి ఆయా కుటుంబాల సమగ్ర వివరాలను సేకరించి నమోదు చేయాలని సూచించారు.ఇందుకోసం నోడల్ అధికారు లను కోఆర్డినేషన్ అధికారులను క్షేత స్థాయి లో వివిధశాఖల అధికారులతోబృందాలను నియమించినట్లుకలెక్టర్ తెలిపారు.జిల్లాలో సంబందించిన.జనగామ మండలం పెద్ద తండాలోని138కుటుంబాలను ఎంపిక చేసి ఎంపీడీఓ ఎఆర్ఐ జనగామ పంచాయతీ సెక్రటరీ ఫీల్డ్అసిస్టెంట్,ఆశఅంగన్వాడీ వర్క ర్లతో కూడిన ఒక బృందం సభ్యులు సర్వేలో పాల్గొంటారన్నారు.వీరికి నోడల్ అధికారిగా డిప్యుటీకలెక్టర్ సుహాసిని, కోఆర్డినేషన్ అధి కారి జడ్పీ సీఈఓ సరిత వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలోకి వచ్చే24వవార్డులోని పాత బీట్ బజారు కుర్మవాడ, నాగులకుంటలోని 423 కుటుంబాలలో సర్వేజరుగుతుందని నోడల్ అధికారిగా జనగామ ఆర్డీఓ కొమురయ్య అలాగే కోఆర్డినేషన్ అధికారిగా జిల్లా పరి షత్ సిఈఓ సరిత ఉంటారని.క్షేత్రస్థాయిలో మున్సిపల్,కమిషనర్,మేనేజర్,తహసీల్దార్, ఏంఆర్ఐ రెవిన్యూ,మున్సిపల్కి సంబందిం చిన అధికారులతో కూడిన3టీమ్స్ ఉంటా రన్నారు.అలాగే స్టేషన్ఘనపూర్ నియోజక వర్గంసంబందించిరఘునాథ్పల్లిమండలం కన్నాయిపల్లిలోని196మాధారం గ్రామంలో 178కుటుంబాలను ఎంపిక చేసినట్లు తెలి పారు.దీనికి జనగామ ఆర్డీఓను నోడల్ అధి కారిగాకోఆర్డినేషన్అధికారిగాడీపీఓస్వరూప ను అలాగే క్షేత్రస్థాయిలో తహసీల్దార్ పంచా యతీసెక్రటరీ,ఫీల్డ్అసిస్టెంట్,అంగన్వాడీ,ఆశ వర్కర్లతో కూడిన రెండుటీమ్స్ లను నియ మించామన్నారు.పాలకుర్తి నియోజకవర్గం సంబందించిన పాలకుర్తిమండలం రాఘువా పురంగ్రామంలోని165కుటుంబాలని ఎంపిక చేసినామన్నారు స్టేషన్ ఘనపూర్ ఆర్డీఓ వెంకన్నను నోడల్అధికారిగా డి.ఆర్.డి.ఓ. పిడి వసంతను కోఆర్డినేషన్ అధికారిగా మండలతహసీల్దార్, ఎఆర్ఐ పంచాయతీ సెక్రటరీ,ఫీల్డ్అసిస్టెంట్,ఆశ,అంగన్వాడీ వర్క ర్లతో కూడిన రెండుబృందాలు ఈసర్వేలో పాల్గొననున్నట్లు కలెక్టర్ తెలిపారు ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీప్రక్రియ కోసం జరిగే ఈ సర్వేను పకడ్బందీగా,పక్కా కార్యాచరణతో ప్రతీఅధికారి ముందుకు వెళ్లాలని కుటుంబ సభ్యులవివరాల నమోదులోఎలాంటి పొర పాట్లకు ఆస్కారంలేకుండాఅధికారులు జాగ్ర త్తగా వ్యవహరించాలన్నారు.ఎంపిక చేసిన కుటుంబాలకి సంబందించినపూర్తివివరాలు నమోదుచేయాలన్నారు.సర్వే సందర్భంగా ఫ్యామిలీ ఫొటోను సేకరించడం తప్పనిసరి కాదని,ఫొటోకోసం ఎవరినీ ఒత్తిడి చేయరా దని జిల్లాకలెక్టర్ అధికారులకుస్పష్టంచేశారు

### భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో

# మహాత్మ గాంధే కీలకం

- అహింస మార్గంతో అణగారిన వర్గాలకు పోరాడిన వ్యక్తి
- సమానత్వం,శాంతికి చేపట్టిన సిద్ధాంతాలు ప్రేరణగా నిలిచాయి

**జనగామనవభూమిప్రతినిధి అక్టోబర్(2)** :స్వేచ్ఛ సమానత్వంతో బ్రిటిష్ పాలన నుంచి భారత దేశానికి స్వాతంత్ర్యం సాధిం చడంలో కీలకపాత్ర పోషించిన పూజ్యనీయు లు బాపూజీ మహాత్మాగాంధని ఆమహనీ యుని అడుగుజాడల్లో ప్రతిఒక్కరూ నడ వాలని అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ సూచించారు.బుధవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ జిల్లా అధికారి బి.రవీందర్ ఆధ్వర్యంలో 155వ మహాత్మా గాంధీ జయంతి ఉత్సవంఘనంగాజరిగింది ఈకార్యక్రమానికి.ముఖ్య అతిథులుగా జిల్లాఅదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పాల్గొనిమాట్లాడారు.అంతకు ముందు అదనపు కలెక్టర్ జిల్లాఅధికారులు సిబ్బందితో కలిసిమహాత్మగాంధీజీచిత్రపటానికిపూలమాలలు వేసిఘనంగా నివాళులర్పించారు.ఈసంద ర్భంగా అదనపుకలెక్టర్ మాట్లాడుతూ,సమా నత్వం శాంతి కోసం గాంధీజీ చేపట్టిన పోరా టాలు,సిద్ధాంతాలు మనకుప్రేరణగా నిలిచా యన్నారు.విదేశీ వస్తువులను బహిష్కరిం చాలని దేశం లో తయారయ్యే దుస్తులను మాత్రమేధరించాలని ఆనాడుగాంధీజీ చేప టిఉద్యమఫలితమే ఈనాడు చేనేతదినోత్సవంగాజరుపుకుంటున్నామన్నారు.అహింస అనే ఆయుధంతో చేపట్టిన ఉద్యమాలు యావత్ ప్రపంచానికే స్ఫూర్తిగా నిలిచాయన్నారు.ఆమహనీయుని త్యాగ ఫలితమే నేడు మనంఅనుభవిస్తున్న స్వేచ్ఛ స్వాతంత్ర్యాలుగా తెలిపారు.గాంధీజీ కన్న కలలు సాకారం అయ్యేలాగా వారి అడుగు జాడల్లోనడుస్తూస్వాతంత్ర్య ఫలాలను భవి ష్యత్ తరాలవారికి అందేలా ప్రతిఒక్కరం కృషి చేయాలన్నారు.పారిశుధ్యం మెరుగు కోసం జిల్లాలో చేపట్టిన స్వచ్ఛతాహి కార్య క్రమంవిజయవంతంగాకొనసాగుతుందన్నారు.గ్రామాలు పరిశు భ్రంగాఉండాలనిఆనాడు గాంధీజీ కన్నకలలు సాకారంఅవుతున్నాయన్నారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్, విద్యాశాఖ అధికారి రాము, పశుసంవర్ధక శాఖ అధికారి రాధా కిషన్, తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలు



**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 02 ( నవభూమి )** : భీమారం మండల కేంద్రంలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువైన పూల పండుగ బతుకమ్మ సంబరాల్లో భాగంగా తొమ్మిది రోజుల బతుకమ్మ పండుగలో మొదటి రోజున ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలతో ప్రారంభిస్తారు. మహిళలు ఎంతో ఇష్టంగా సంబరంగా నిర్వహించుకునే అతిపెద్ద పండుగ బతుకమ్మను తీరొక్క పూలు తీసుకువచ్చి అందంగా బతుకమ్మను పేర్చి కాలనీ కూడలిలో బతుకమ్మలను ఉంచి వాటి చుట్టూ తిరుగుతూ చిన్న పెద్దలందరూ ఆటపాటలతో సాంప్రదాయమైన నృత్యాలతో బతుకమ్మను ఆరాధించారు



# ప్రపంచంలో నువ్వు చూడాలనుకుంటున్న మార్పు మొదట నీతోనే మొదలవ్వాలన్న గాంధీ





**నర్సాపూర్ నవభూమి :** అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని విశ్రాంత ఉపాధ్యాయులు సత్యసాయి సేవాస సమితి జిల్లా బాధ్యులు ర్యాగలవీరయ్య, కారోబార్ వడ్ల ప్రభాకర్ కొనియాడారు. మహాత్మ గాంధీ155వజయంతినిపురస్కరించుకొని మండల కేంద్రమైన కొల్చారంలో ఘనంగా నివాళులర్పించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి కొబ్బరికాయలు కొట్టి ఘనంగా గాంధీ జయంతి వేడుకలను నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్నిసాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికేస్ఫూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్ఫూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు ఈ కార్యక్రమంలో దేవన గారి శేఖర్ ,కరెంటు రాజా గౌడ్, నింగోల చెన్నయ్య, మహేశ్వర్ రెడ్డి, సంజీవరావు, నిమ్మ గళ్ళ ఆంజనేయులు, సిహెచ్ చిన్న రాములు, రాజుగారి కృష్ణ, దోమకొండ సత్యం, ఆకుల సిద్ధిరాములు, ఆశన్న గారి శ్రీశైలం, చింతల యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి

## లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి

**కౌడిపల్లి (నవభూమి) :**మండలంలోని వెల్మకన్న గ్రామంలో గాంధీ జయంతి, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ నవీన్ గుప్తా మాజీ సర్పంచ్ కాజీపేట రాజేందర్ మాట్లాడుతూ గాంధీజీ గారి 155 వ జయంతి అలాగే లాల్ బహదూర్ శాస్త్రి గారి 120వ జయంతిని ఘనంగా నిర్వహించారు మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల అలాగే లాల్ బహదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు మహాత్మ గాంధీ గారి ఆశయ సాధనలోమనమందరం ముందుకు వెళ్లి భవిష్యత్ తరాలకు మహాత్మా గాంధీ గారి గొప్పతనాన్ని తెలియజేసేలా ఉండాలని అహింసే మార్గమని ముందుకు వెళ్లిన ఈ ప్రపంచానికి ఆదర్శప్రాయుడయ్యాడని వారన్నారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ రెడ్డి, ముత్యాలు, కర్ణం బాగులు, అశోక్ , గంగా గౌడ్, సాయిలు, రాములు, కిషన్, విజయ్, భూమయ్య, రమేష్, వినోద్, సామెల్, నర్సింగ్ , రవి సాగర్, ఒల్డిన్, సామేల్ పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**నర్సాపూర్ నవభూమి :** కొల్చారం మండల పరిధిలో ని అప్పాజీపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి లచ్చుమ్మ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ బుధవారం నాడు మరణించారు వారి కుటుంబానికి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు మండల గౌడ సంఘం అధ్యక్షుడు మాజీ సర్పంచ్ సునీత వెంకట్ గౌడ్ (గజినీ) అందజేశారు. ధనరాజ్. గోపాల్. సత్యనారాయణ. చింతల భాగయ్య. చలం యాదగిరి తదితరులు ఉన్నారు.

# గిరిజన జాతి హక్కుల పరిరక్షణ కోసం పాటుపడతా..

## లంబాడిల ఐక్య వేదిక జడ్చర్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ రవీందర్ నాయక్



**జడ్చర్ల నవభూమి ప్రతినిధి :** సమాజంలో వెనుకబడిన గిరిజన జాతి ప్రజల అభ్యున్నతి కోసం వారి హక్కుల పరిరక్షణ కోసం తన వంతు కృషి చేస్తానని లంబాడిల ఐక్య వేదిక జడ్చర్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ రవీందర్ నాయక్ పేర్కొన్నారు. మద్దురు మండలంలో జరిగిన సద్గురు శ్రీ శ్రీ శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ మరియు మెరియమా భవాని ఆలయ భూమి పూజలో భాగంగా జరిగిన సమావేశంలో లంబాడిల ఐక్య వేదిక జడ్చర్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ గా తనను నియమించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన సమాజంలో మన దేశంలోని అత్యంత పూర్వికుల వారసాత్వాన్ని కలిగిన సంప్రదాయాలు జీవన విధానాలు మన సంస్కృతి విలువైన అంకురాలని అన్నారు. తాను ఈ బాధ్యత తీసుకోవడంతో గిరిజన జాతి అభివృద్ధి వారి హక్కుల పరిరక్షణ వారి జీవన ప్రమాణల పెంపు తదితర విషయాలపై మరింత దృష్టి సాధిస్తానని తెలిపారు. తనకి ఈ అవకాశం కల్పించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రాజ్ కుమార్ జాదవ్, రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ రమేష్ జాదవ్ తదితరులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# జాతిపిత మహాత్మా గాంధీ ఆశయ సాధన కోసం కృషి చేద్దాం..

## దేవుని గుట్ట తండా మాజీ సర్పంచ్ రాములు నాయక్

**జడ్చర్ల-నవభూమి ప్రతినిది,:** భారతదేశ జాతిపిత మహాత్మా గాంధీ చేసిన మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని, ఆయన ఆశయ సాధన కోసం కృషి చేద్దామని దేవుని గుట్ట తాండ మాజీ సర్పంచ్ రాములు నాయక్ పిలుపునిచ్చారు. బుధవారం ఈ మేరకు మండల పరిధిలోని దేవుని గుట్ట తండా గ్రామ పంచాయతీలో గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ లో మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం వాటర్ మాను శంకర్ నాయక్ శాలువాతో సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలు బిల్లులు రాక ఇబ్బందులకు గురవుతున్నారని, ఉపాధి అవకాశాలు మరింత మందికి కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ ఉదయ్, అంగన్వాడీ టీచర్ యాదమ్మ, గ్రామ పెద్దలు కిషన్ నాయక్, రవి నాయక్, జానా నాయక్, కృష్ణా నాయక్, రాములు నాయక్, శ్రీధర్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# మహాత్మా గాంధీ చూపిన బాటలో నడుద్దాం...

## జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే







**ఆసిఫాబాద్ నవభూమి న్యూస్ :** దేశానికి స్వాతంత్రం సాధించడంలో మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గాన్ని మనమందరం అనుసరిద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, జిల్లా అధికారులతో కలిసి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి మహాత్మా చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో మహాత్మా గాంధీ చూపిన అహింస, శాంతియుత మార్గంలో పోరాడి స్వాతంత్రం సాధించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. స్వాతంత్ర ఉద్యమంలో శాంతియుత మార్గాన్ని అనుసరించి అనేక పోరాటాలు చేశారని, దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ఎందరో నాయకులకు మహాత్మా గాంధీ ఆదర్శంగా నిలిచారని అన్నారు. ఇలాంటి మహనీయుల చరిత్ర, త్యాగాలను భావితరాల వారికి అందించి వారు చూపిన మార్గాన్ని అనుసరించి దేశ అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ లోని వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అభ్యాసనపైన మక్కువతోఎంబిబిఎస్ సీట్ సాధించా

## రమావత్ దినేష్ రాథోడ్



**నర్సాపూర్ నవభూమి :** కొల్చారం: మండలం వసురం తాండ గ్రామపంచాయతీ పరిధిలోని అచ్చన పల్లి తాండకు చెందిన రమావత్ లాల్య వ్యవసాయ నేపథ్యంలో కుటుంబం అయినప్పటికీ ల్యాండ్ సర్వేయర్ గా పనిచేస్తూ చదువు పట్ల ఉన్న ఆసక్తితో తన పిల్లల్ని ఉన్నత చదువులు చదివిస్తూ తన కుమారుడు రమావత్ దినేష్ రాథోడ్ వైద్య ప్రవేశ పరీక్షా నీట్ 2024లో ఉత్తీర్ణత సాధించాడు ఈ సందర్భంగా రమావత్ దినేష్ రాథోడ్ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో వైద్యుని కావాలని, సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో ఒక సంవత్సరం పాటు కష్టపడి చదివి నీట్-2024లో 720కి 462 స్కోర్ సాధించి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ చేవెళ్ల లో ఎంబిబిఎస్ సీట్ రావడం జరిగిందని అన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి

### గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు





**సంగారెడ్డి బ్యూరో నవ భూమి :** మహాత్మా గాంధీ జయంతి కార్యక్రమం లో పాల్గొన్న ఫోరమ్ నాయకులు. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి జిల్లా కేంద్రం జిల్లా పరిషత్ ప్రాంగణంలో గల మహాత్మా గాంధీ విగ్రహనికి పూల మాల వేసి నివాళులు అర్పించిన ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి నాయకులు ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర ఉద్యమన్ని కులమతాలకు అతీతంగా దేశ ప్రజల్ని ఐక్యం చేసి అహింస మార్గం ద్వారా దేశ స్వాతంత్ర ఉద్యమం నడిపిన మహాత్మా గాంధీ ప్రపంచంలో ని అనేక దేశాలకు స్ఫూర్తి గా నిలిచారని ఆయన జయంతి ని ఐక్యరాజ్య సమితి సైతం ప్రపంచ అహింసా దినంగా ప్రకటించి మహాత్మా గాంధీని గౌరవించడం భారతీయులకు గర్వకారణం అని,మహాత్మా గాంధీ చూపిన అహింస మార్గం ద్వారా నేటి యువత ప్రజా సమస్య ల పరిష్కారం కొరకు ఉద్యమాలు చేయాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో ఫోరమ్ ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి అమిదిపురం మహేష్ కుమార్, టీజెస్ యువత అధ్యక్షులు డి పాండు ఫోరమ్ సహా కార్యదర్శి పాండు రంగం, శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులు సాయి వరాల, రాము, మల్లేశం,సాంబ, సామాన్విత తదితరులు పాల్గొన్నారు.

## భీమారంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 02(నవభూమి) :** భీమారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గాంధీజీ 155వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాపూజీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా భీమారం మండల అధ్యక్షులు మరియు కాంగ్రెస్ మండల యూత్ జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ చూపిన బాటలో ప్రతి ఒక్కరు నడవాలని, సత్యం ధర్మం న్యాయం విలువలతో నిజాయితీగా జీవించాలని ప్రతి ఒక్కరు వ్యక్తిగత జీవితంలో గాంధీజీ సూచించిన బాటలో నడవాలని తెలిపారు. శాంతి అహింస సత్యం మార్గంలో ముందుకు సాగాలిని దేశం కోసం అహింస. శాంతియుత పోరాటమే గాంధీ మార్గం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొత్తపెల్లి మోహన్ రెడ్డి,కాంగ్రెస్ మండల కమిటీ యూత్ జనరల్ సెక్రెటరీ అరకాల రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు పోడేటి రవి కొక్కుల నరేష్. బూనేని సుధాకర్. సూరం శ్యామ్ సుందర్ రెడ్డి. కోట రమేష్. జంగిలి గట్టయ్య. పందుల శ్రీకాంత్. దబ్బేట శ్రీకాంత్. కొమ్ము ప్రవీణ్. మనుపోతుల రాజు. నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### అంగరంగ వైభవంగా ప్రారంభమైన

# బతుకమ్మ ఉత్సవాలు

- మండలంలో బతుకమ్మలతో ముస్తాబైన గ్రామాలు,పుర వీధులు
- రకరకాల పూలతో బతుకమ్మను పేర్చి,కోలాటాలతో పాటలలో నిమగ్నమైన ఆడపడుచులు













**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిది, :**కాటారం మండలంలో బుధవారం నుండి తొమ్మిది రోజుల పాటు నిర్వహించే బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా ప్రారణమైనాయి.రంగు రంగుల పూలతో బతుకమ్మను పేర్చి సాయంత్రం సమయంలో మండలం లోని అన్ని గ్రామాలలో,వీధులలో పాటలు పాడుతూ,కోలాటాలు చేస్తూ, నృత్యాలతో,ఆటపాటలతో ఆడుతూ బతుకమ్మ ఉత్సవాలను ప్రారంభించారు.బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక.ఇది ప్రకృతితో మమేకమైన పండుగ.చిన్నాపెద్దా అనే తేడా లేకుండా జానపద పాటలతో ఆడుతూ పాడుతూ చేసుకునే గొప్ప పండుగ. కాటారం మండలం లోని ప్రతి గ్రామం రంగురంగుల పూలతో సుందరంగా మారింది.నేటి నుంచి మండల వ్యాప్తంగా బతుకమ్మ సంబరాలు మొదలయ్యాయి.రాష్ట్ర పండుగ అయిన 'బతుకమ్మ' ఉత్సవాలు జరుపుకునేందుకు మండలంలోని ఆడపడుచులు అందరూ సిద్దమయ్యారు. మండలం లోని అన్ని పల్లెల్లో బతుకమ్మ సంబరాలను అంబరాన్ని అంటేలా నిర్వహిస్తారు.పెళ్లైన ఆడవాళ్లు పుట్టింటికి వచ్చి బతుకమ్మను పేరుస్తారు.బతుకమ్మను పేర్చేందుకు మగవాళ్లు పొలాలకు పోయి తంగేడు, మందారం, బంతి,సీతజడ, తామర పూలతో పాటు ఇంకా ఎన్నో రకాల పూలను తీసుకొస్తే వాటితో ఆడవాళ్లు బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మకు ఒక్కోరోజు ఒక్కో నైవేద్యం పెడతారు. తొమ్మిది రోజులు సమర్పించే నైవేద్యాలలో మొక్కజొన్నలు, జొన్నలు,సజ్జలు, మినుములు,శనగలు,పెసలు, పల్లీలు, నువ్వులు,గోధుమలు,బియ్యం,బెల్లం, పాలతో చేసినవి సమర్పిస్తారు. బతుకమ్మను ఒక్కోరోజు ఒక్కో పేరుతో పిలుస్తారు.ఎంగిలి పూల బతుకమ్మగా మొదలై మొదటిరోజు ఎంగిలి పూల బతుకమ్మ అంటారు. సాధారణంగా పూలను చేయి లేదా కత్తెరతో కట్ చేస్తాం. కానీ,కొందరు నోటితో కూడా తుంచి బతుకమ్మను తయారు చేస్తారు.ఆ విధంగా మొదటి రోజు చేసే బతుకమ్మ కు ఎంగిలి పూల బతుకమ్మ అని ప్రాచుర్యంలోకి వచ్చింది. భక్తిశ్రద్ధలతో నిర్వహించే ఈ పండుగ ఏటా 'పెత్రమాస' లో ప్రారంభమవుతుంది. సంప్రధాయ దుస్తులు ధరించిన మహిళల చేతుల్లో రంగురంగుల పూలతో బతుకమ్మను పేరుస్తారు. ఇక రెండోరోజు అటుకుల బతుకమ్మ,మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ,అయిదో రోజు అట్ల బియ్యం బతుకమ్మ,ఆరో రోజున అలిగిన బతుకమ్మ, ఏడో రోజు వేపకాయల బతుకమ్మ,ఎనిమిదో రోజు వెన్న ముద్దల బతుకమ్మ, తొమ్మిదోరోజు బతుకమ్మ అని పిలుస్తారు.ప్రకృతితో మమేకమైన పండుగను జరుపుకునేందుకు కాటా రం మండలంలోని అన్ని గ్రామాలు ముస్తాబైనవి.తొమ్మిది రోజుల వేడుకలను అట్టహాసంగా జరుగనున్నాయి.చిన్నా పెద్ద తేడా లేకుండా మహిళలంతా 'బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో' అని పాటలు పాడుతూ ఆటలు ఆడారు. రంగు రంగులతో అందంగా బతుకమ్మలతో గ్రామాలన్నీ పూల వనాలుగా మారాయి.రాష్ట్ర పండుగ అయిన బతుకమ్మ ఉత్సవాలు బుధవారం ఎంగిలి బతుకమ్మతో మొదలై.. సద్దుల బతుకమ్మతో ముగియనున్నాయి.వేడుకలను ఘనంగా నిర్వహించుకునేందుకు ఆడపడుచులు రెడీ అయ్యారు.పెళ్లయిన మహిళలు పుట్టింటికి చేరుకొని బతుకమ్మ పేర్చనున్నారు.రోజుకో బతుకమ్మను పేరుస్తూ తొమ్మిది రకాల నైవేద్యాల ను సమర్పిస్తారు.తొలి రోజు బతుకమ్మను ఎంగిలి పూల బతుకమ్మను నిర్వహిస్తారు.పండుగ 'పెత్రమాస' (పితృఅమావాస్య) రోజున ఎంగిలి పూల బతుకమ్మతో మొదలవుతుంది.ఎంగిలి పూల బతుకమ్మను అలా పిలవడానికి ఓ కారణం ఉంది. సాధారణంగా చాలామంది చేతులతో కొందరు కత్తెరతో తెంచుతుంటారు.మరికొందరు నోటితో తుంచి బతుకమ్మలను పేరుస్తారు. అందుకే తొలిరోజు బతుకమ్మను ఎంగిలిపూల బతుకమ్మగా ప్రాచుర్యంలోకి వచ్చింది.ఇక రెండో రోజు పేర్చే బతుకమ్మను అటుకుల బతుకమ్మ, మూడోరోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు బతుకమ్మను బియ్యం బతుకమ్మ, ఐదోరోజు అట్ల బియ్యం బతుకమ్మ, ఆరో రోజున అలిగిన బతుకమ్మ,ఏడో రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదో రోజు సద్దుల బతుకమ్మలను పేరుస్తారు. ఆశ్వయుజ మాసం వచ్చిందంటే బతుకమ్మ పండుగ మొదలైనట్లే. భాద్రపద అమావాస్య నుంచి తొమ్మిదిరోజుల పాటు వేడుకలను జరుపుకుంటారు.బతుకమ్మ తెలంగాణలో ప్రధాన పండుగ.దసరాకు ముందు దుర్గాష్టమి రోజున సద్దుల బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.అయితే, బతుకమ్మ పండుగ వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి.ఇందులో ప్రధాన మైన కథ ఒకటి ఉన్నది. ఓ బాలిక భూస్వాముల అకృత్యాలను భరించలేక ఆత్మహత్య చేసుకున్నది.అప్పుడు ఆ ఊరి ప్రజలు అందరూ ఆమెను కలకాలం 'బతుకమ్మా' అంటూ దీవించారని అప్పటి నుంచే ఆ బాలికను కీర్తిస్తూ, గౌరమ్మని పూజిస్తూ స్త్రీలకు సంబంధించిన పండుగగా 'బతుకమ్మ' ప్రాచుర్యంలోకి వచ్చిందంటారు.'బతుకమ్మ' వేడుక సందర్భంగా మహిళలంతా తమకు ఎలాంటి ఆపదలు రావొద్దని,భర్త, పిల్లాపాపలను కాపాడాలని గౌరమ్మను వేడుకుంటారు.మరో కథ సైతం ప్రచారం లో ఉంది.దక్షిణ భారత దేశాన్ని పాలించిన చోళ వంశ చక్రవర్తి ధర్మాంగదుడు సంతానం కోసం పూజలు చేయగా ఆయన భార్య లక్ష్మీ దేవి అనుగ్రహంతో ఆమెకు కూతురు జన్మించింది. ఆమెకు లక్ష్మి అనే పేరుపెట్టారు. చిన్ననాటి నుంచి లక్ష్మి అనేక గండాలను ఎదుర్కొంది.ఆ సమయం లో తల్లిదండ్రులు ఆమెకు 'బతుకమ్మ' అని పేరు పెట్టారు. అప్పటి నుంచి యువతులు మంచి భర్తను ప్రసాదించాలని కోరుతూ బతుకమ్మ పూజించడం ఆనవాయితీగా మారిందంటారు.

# భీమారం కేంద్రంలో వన్యపాణి వారోత్సవాలు






**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి అక్టోబర్ 02 ( నవభూమి) :** భీమారం మండలం కేంద్రంలోని అర్బన్ పార్క్ గొల్లవాగు ప్రాజెక్ట్, బూరుగుపల్లి మరియు కిష్టంపేట సెక్షన్ లో బర్డ్స్ అండ్ బటర్ఫ్లై సర్వే నిర్వహించారు. బూరుగుపల్లి,గొల్లవాగు ప్రాజెక్టు వద్ద వన్య ప్రాణి వారోత్సవాలు జరిపారు. ఈ వారోత్సవాలు అక్టోబర్ రెండవ తేదీ నుండి ఎనిమిదో తేదీ వరకు కవ్వాల్ టైగర్ రిజర్వ్ చెన్నూర్ రేంజ్- చెన్నూర్ డివిజన్ జిల్లా మంచిర్యాల్ తెలంగాణ ప్రభుత్వం అటవీశాఖ నిర్వహిస్తున్నారు. వన్యపని వారోత్సవాల్లో భాగంగా గొలవకు ప్రాజెక్టు నందు పక్షులను వీక్షించడం జరిగింది ఈ కార్యక్రమం నందు డాక్టర్ రంజాన్ వీరానిజి, మంచిర్యాల్ డి ఎఫ్ ఓ శివ ఆశిష్ సింగ్, మంచిర్యాల ఎఫ్ డి ఓ సర్వేశ్వర్ మరియు చెన్నూరు రేంజ్ ఆఫీసర్ అప్పలకొండ, మంచిర్యాల జిల్లాలోని అధికారులు బూరుగుపల్లి సెక్షన్ ఆఫీసర్ విజయలక్ష్మి, బీట్ అధికారిని సంధ్య మరియు అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# నేటి నుండి శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం




**కాటారం,అక్టోబర్ 2 నవభూమి ప్రతినిది ,:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం ధన్వాద గ్రామంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో నేటి నుండి తేది: 12/10/2024 వరకు శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు జరుగు తాయని ఆలయ పూజారి రాంభట్ల కృష్ణమోహన్ శర్మ ఒక ప్రకటనలో తెలియజేసాడు.అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.మొదటి రోజు శ్రీ స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా,రెండవ రోజు బాల త్రిపుర సుందరి దేవిగా,మూడవ రోజు గాయిత్రి దేవిగా,నాల్గవ రోజు అన్నపూర్ణ దేవిగా,ఐదవ రోజు లలితా త్రిపుర సుందరీ దేవిగా,ఆరవ రోజు మహాలక్ష్మి అమ్మవారిగా,ఏడవ రోజు సరస్వతి దేవిగా,ఎనిమిదవ రోజు దుర్గాదేవిగా,తొమ్మిదవ రోజు మహిషాసుర మర్ధిని,పదవ రోజు శ్రీ రాజ రాజేశ్వరీ దేవిగా భక్తులకు దర్శనం ఇస్తుందని తెలిపాడు.ప్రతిరోజూ అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు.లక్ష్మీ పూజలు,సరస్వతి పూజలు,చండీ హెూమం,భజనలు అంగరంగ వైభవంగా నిర్వహించబడునని ఆలయ అర్చకులు కృష్ణమోహన్ శర్మ తెలిపాడు.భక్తులు కుల,మతాలకు అతీతంగా అందరూ పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని తెలియజేసాడు.

## సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు

# పాత్లావత్ రవి నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటీ

- రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండల సేవాలాల్ సేన ప్రధాన కార్య దర్శి గా కడవత్ జగన్ నాయక్

**వికారాబాద్ అక్టోబర్ 2 నవ భూమి జిల్లా ప్రతినిధి :** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఫరూక్ నగర్ మండలం కేంద్రం వెంకన్న గూడ లో సేవాలాల్ సేన సమావేశం తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్‌బీ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి గ్రామం ప్రజలు మరియు సేవాలాల్ సేన ఫరూక్ నగర్ మండలం వెల్లి జర్ల గ్రామ అధ్యక్షులు కేతావత్ శ్రీను నాయక్ పాల్గొన్నారు. సేవాలాల్ సేన తెలంగాణ రాష్ట్ర ఉప అధ్యక్షులు పాత్లావత్ రవి నాయక్‌ఈ కార్యక్రమని ఉద్దేశించి మాట్లాడుతూ బుధవారం రంగారెడ్డి మండల కేంద్రంలో మండల ప్రధాన కార్య దర్శి గా ఎన్నుకోవడం జరిగింది అనంతరం వారికి నియామక పత్రాలను ఇవ్వడం జరిగింది త్వరలోనే పూర్తిస్థాయి మండల కమిటీని ప్రకటిస్తామని అన్నారు 10% గిరిజన రిజర్వేషన్ పెంపు జీవో నెంబర్ 33 కు చట్టబద్ధత కల్పించాలని అన్ని రంగాల్లో అమలు చేయాలని అలాగే ఏజెన్సీ ప్రాంతంలో జీవో నెంబర్ 3 ను పునరుద్ధరించి కొనసాగించాలి. నూతనంగా ఏర్పడ్డ తండా గ్రామపంచాయతీలను రెవెన్యూ పంచాయతీలుగా గుర్తించి తండా అభివృద్ధి బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడ్డ



కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులకు ఇచ్చిన ప్రతి హామీని వెంటనే అమలు చేయాలని కోరుతూ గిరిజన లంబాడీలకు అన్ని రంగాలలో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సమస్యలపై కొట్లాడే సంఘం సేవాలాల్ సేన అని అన్నారు గిరిజన సమస్యల పరిష్కార సాధనకై సేవాలాల్ సేన ఎల్లప్పుడూ వెంట ఉంటదని అన్నారు.

# మహనీయుల సంకల్పాన్ని స్ఫూర్తిగా తీసుకుందాం

- షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మైనారిటీ నేత ఇబ్రహీం
- ఘనంగా మహాత్మా గాంధీ,
- లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**షాద్‌నగర్ నవభూమి ప్రతినిధి :** భారతదేశ స్వాతంత్రం పోరాటంలో క్రియాశీలక పాత్ర పోషించిన జాతిపిత మహాత్మా గాంధీ, అలాగే లాల్ బహదూర్ శాస్త్రిల సంకల్పాన్ని ప్రతి ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నేత మహమ్మద్ ఇబ్రహీం తదితరులు పిలుపునిచ్చారు. బుధవారం మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి ల జయంతి సందర్భంగా
షాద్ నగర్ లోని గంజ్ లో మున్సిపాలిటీ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. మహాత్మా గాంధీ మరియు లాల్ బహుదూర్ శాస్త్రి గారి జయంతి సందర్భంగా వారి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, కమిషనర్ వెంకన్న, కౌన్సిలర్ మహేశ్వరి, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ప్రెడిసెంట్ కొంకళ్ళ చెన్నయ్య, నేతలు చెంది తిరుపతి రెడ్డి, బాబర్ ఖాన్, అగ్గనూర్ బస్వ%శీ%, శ్రీకాంత్ రెడ్డి, ఇబ్రహీం, రాజేందర్ రెడ్డి, విజయ్ కుమార్ రెడ్డి, ముబారక్ అలీ ఖాన్, రఘు నాయక్, బాలరాజు గౌడ్, ఖదీర్, కొప్పునూరి ప్రవీణ్ వాసు, జగదీష్, నరేష్, సత్తయ్య, మన్నే రవి, రాజు నాయక్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సంజు నాయక్ జన్మదిన వేడుకలు

- శాలువ, పూలమాలలతో ఘన సత్కారం



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బాలనగర్ మండలం ఉమ్మడి నేరల్లపల్లీ కి చెందిన యువ నాయకుడు సంజు నాయక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. బుధవారం ఈ మేరకు ఊటకుంట తండా, నేరళ్లపల్లి తదితర గ్రామాలకు చెందిన ప్రజాసంఘాల నాయకులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు సంజు నాయకులు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నేరెళ్లపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ అంబేద్కర్ యువజన సంఘం నేరల్లపల్లీ ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. తన జన్మ దినోత్సవ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం జరిగిందని వెల్లడించారు. తనపై అభిమానంతో



జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.